నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 296 | గురువారం,19 మార్చ్ 2026 | పేజీలు - 8 వెల : 3/-




## ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం : 9 మంది మృతి



న్యూఢిల్లీ :**వాస్తవ తెలంగాణ :** ఢిల్లీలోని పాలెంలో బుధవారం నాలుగు అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. పాలెం మెట్రో స్టేషన్ సమీపంలోని శ్రీరామ్ చౌక్ వద్ద గల్లీ నెంబర్ -2లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఆ బిల్డింగ్‌లోని బేస్మెంట్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో బట్టల దుకాణంతోపాటు కాస్మెటిక్స్ షోరం కూడా ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. టాప్ రెండు ఫ్లోర్లలో ఇంటి యజమానులు ఉంటారు. వారు నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులను ప్రవేశ్ (33), కమల్ (39), ఆషు (35), లాడో (70), హిమాన్షి (22)లుగా గుర్తించారు. వీరితోపాటు 15 ఏళ్లు, ఆరు, మూడు సంవత్సరాల చిన్నారులు కూడా అగ్నికి ఆహుతయ్యారు. దీపిక (28) అనే మహిళను ఇందిరిగాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చేసరికి మృతి చెందింది. ఈ ఘటనలో గాయపడిన అనీల్, సచిన్, ఓ బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టి మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మృతులకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు తన సంతాపం తెలిపారు. ఈ ప్రమాద సమయంలో కాంగ్రెస్ సభ్యులు బాధితులకు సహాయం అందించాలని ఆమె కోరారు.

## రైతు సోదరులు, సోదరీమణులకు హృదయపూర్వక ఆహ్వానం

**వాస్తవ తెలంగాణ :** మార్చి 18: ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నర్మెట్టలో వ్యవసాయ,మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు మహోత్సవంనిర్వహించబడుతున్నది. ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్,బ్యాంకులు, యఫ్ పి ఓ లు, స్టార్టప్‌లు మరియు ప్రైవేట్ కంపెనీల ప్రదర్శనలు మరియు అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక ముఖాముఖీ కార్యక్రమాలు,22వ తేదీ సాయంత్రం 4.00 గం లకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం మరియు రైతు భరోసా నిధుల విడుదల కావున ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు, మరియు రైతు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, చేనేతడజౌళి,సహకార శాఖ మంత్రివర్యులు



## ప్రళయకాల.. ఫైటర్స్!

### రంగంలోకి డూమ్స్ డే ఫ్లైట్స్

వాటి నుంచే యుద్ధ కమాండ్‌లు, పర్యవేక్షణ

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనే ఉపయోగం

ఫ్లయింగ్ కమాండ్ సెంటర్‌గా పనిచేసే రక్షణ వ్యవస్థ

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పెంటగాన్ నిర్ణయం

5

అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన రహస్య విమానాలుగా పేరుగాంచిన ఈ-6బి మెర్క్యూరీని పెంటాగాన్ రంగంలోకి దించింది. వాటినే సాధారణంగా 'డూమ్స్ డే' (ప్రళయ కాల) విమానాలు అని పిలుస్తారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇవి ఆకాశంలో ప్రత్యక్షం కావడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనాన్ని రేపుతోంది. 'డూమ్స్ డే' విమానాలను అమెరికా రక్షణ శాఖ కేవలం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనే రంగంలోకి దింపుతుంది. ఒకవేళ భూమిపై ఉన్న అమెరికా సమాచార వ్యవస్థలు లేదా సిగ్నలింగ్ వ్యవస్థలు అణ్వాయుధ దాడి వల్ల పూర్తిగా ధ్వంసమైతే, ఈ విమానాలు గాలిలోనే ఉండి దేశ సైనిక కార్యకలాపాలను సమన్వయం చేస్తాయి.

## బంకర్లపై బాంబులు

భూగర్భ క్షిపణి కేంద్రాలపై దాడి

హర్మూజ్ మార్గంలో బాంబుల వర్షం

ఇరాన్ భూగర్భ క్షిపణి స్థావరాలు ధ్వంసం

అధికారికంగా ప్రకటించిన అమెరికా

5



**వాస్తవ తెలంగాణ :** అసెంబ్లీలో మూసీ నది వ్యవహారం గందరగోళంగా మారింది. బుధవారంనాటి ప్రశ్నోత్తరాలకార్యక్రమం హాట్ హాట్‌గా సాగింది.. సభ ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు.. ముందుగా మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సభలో ప్రస్తావించారు. "పాకిస్థాన్‌లో బ్యాన్ చేసిన మెయిన్ హార్ట్ అనే కంపెనీకి మూసీ డీపీఆర్ తయారీ బాధ్యత ఇచ్చారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని చెప్పారు. కానీ, రెండు నెలల్లో ఎలా డీపీఆర్ తయారైంది? ఆ చమత్కారం ఏంటో చెప్పాలి" అని ప్రభుత్వాన్ని అడిగారు. మూసీ ప్రక్షాళన విషయంలో తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు.

# మూసీ.. రభస!

## అసెంబ్లీలో గరం గరం

బ్యాన్ చేసిన కంపెనీకి డీపీఆర్ బాధ్యతలా?

18 నెలల్లో రావాల్సిన డీపీఆర్ 2 నెలల్లో అందజేత 2

ఈ మాయ ఏంటో ప్రభుత్వమే చెప్పాలి

₹16 వేల కోట్ల ప్రాజెక్ట్ ₹లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది

మూసీ బ్యూటీఫికేషన్ పేరుతో పేదల ఆస్తులు ధ్వంసం

ఏకంగా 10 వేలకు పైగా ఇళ్లకు నోటీసులు

రేవంత్ పాలనలో జరుగుతుంది గృహమేధ యాగం

ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్

### కేటీఆర్‌కు భట్టి కౌంటర్..

మురికి కూపంలో జీవిస్తున్న ప్రజల జీవన స్థితిగతులను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు..



## అధికారులే రింగ్ మాస్టర్లు

### సర్కస్‌లా ప్రభుత్వ నిర్వహణ.. అధికారుల తీరుపై కేటీఆర్ ఫైర్

**వాస్తవ తెలంగాణ :** ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి? అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు.

5



## పేదలకే.. ప్రాధాన్యం

### వివక్ష లేని ఇందిరమ్మ

ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత అందిస్తాం

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

వచ్చే మూడేళ్లలో పట్టణ ప్రాంతాల్లోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు

కొత్తగా డిజిటల్ మీడియా పాలసీ రూపొందిస్తున్నాం

శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

6

## ఎంపీ పుట్టా మహేశ్ అంశంపై స్పందించిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ, **వాస్తవ తెలంగాణ :** మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు. అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

## కీలక విషయాలు వెల్లడించిన డీఎస్పీ




**వాస్తవ తెలంగాణ ::** తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో జరిగిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ఋషా రాములు కీలక విషయాలు వెల్లడించారు. కట్నం కోసమే వైష్ణవిని భర్త హరిబాబు హత్య చేశాడు. 10నెలల క్రితం వైష్ణవిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీంతో కట్నం రాలేదని తల్లిదండ్రులు వేధించడంతో వైష్ణవి తల్లిదండ్రులు ఇప్పటికే రూ.5లక్షలు, రెండు గుంటల భూమిని ఇచ్చారు. హరిబాబును అతడి తల్లి, అన్నదమ్ములు ఈ హత్యకు ప్రేరేపించారు. అతడిని నిన్న అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

# మూసీ.. రభస!



వాస్తవ తెలంగాణ :

## అసెంబ్లీలో గరం గరం

- బ్యాన్ చేసిన కంపెనీకి డీపీఆర్ బాధ్యతలా?
- 18 నెలల్లో రావాల్సిన డీపీఆర్ 2 నెలల్లో అందజేత
- ఈ మాయ ఏంటో ప్రభుత్వమే చెప్పాలి
- ₹16 వేల కోట్ల ప్రాజెక్ట్ ₹లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది
- మూసీ బ్యూటీఫికేషన్ పేరుతో పేదల ఆస్తులు ధ్వంసం
- ఏకంగా 10వేలకు పైగా ఇళ్లకు నోటీసులు
- రేవంత్ పాలనలో జరుగుతుంది గృహమేధ యాగం
- ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్



## మూసీపై చర్చకు సిద్ధం: మంత్రి శ్రీధర్ బాబు..

మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిస్తూ.. మూసీ ప్రాజెక్ట్‌పై ఇంకా డిటెయిల్‌గా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అవసరమైతే దీనిపై లఘు చర్చ పెడదామన్నారు. ఇది ప్రశ్నోత్తరాల సమయమని.. తొమ్మిది నిమిషాలకు మించి ఒక ప్రశ్నపై చర్చించకూడదని బీఏసీలో నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు బీఏసీలో చెప్పిన విషయాన్ని వారి సభ్యులకు కూడా చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక ప్రశ్నపైనే సభా సమయాన్ని వృధా చేయొద్దన్నారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన తాము సిద్ధం చేయలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో డీపీఆర్ తయారీ కోసం మెయిన్‌హార్ట్ కంపెనీకి బాధ్యత అప్పగించామన్నారు. ఫిబ్రవరి 2026లో డీపీఆర్ సిద్ధమైందని చెప్పారు. 50 మీటర్ల బఫర్ జోన్ ఉండాలని 2016లో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ఇచ్చిందని.. ఆ జీవోనే తాము అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే బోర్డ్ మీటింగ్‌లో ఏడీబీ నుంచి అప్రూవల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఆ సంస్థ ఇవ్వకపోతే మరో సంస్థ ఇస్తుందన్నారు. మెయిన్‌హార్ట్ కంపెనీ అనేక పనులు చేసిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన ఏ పనినీ తాము ఆపలేదని మంత్రి శ్రీధర్ స్పష్టం చేశారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు




**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో వారి భవనంలో పవిత్ర రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని టిఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు భావండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని సాంప్రదాయంగా ఇలాంటి కార్యక్రమం కొనసాగుతుందని, ఇటువంటి కార్యక్రమాలు మతసామరస్యాన్ని సోదరుభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కోశాధికారి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొత్త బాలాజీ, చెన్నకేశవులు, కళ్యాణ్, కృష్ణారావు, జి కే వెంకటేష్, శ్రావణ్, కరిముల్లా, రహీం అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ప్రాజెక్టుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో సాగునీటి కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న శ్రీ ఉమామహేశ్వర ఎత్తిపోతర ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయింది. గతంలో ఉన్న స్టేను నిలుపుదల చేస్తూ హైకోర్టు ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఈ పథకం ద్వారా సుమారు 71,600 ఎకరాల భూమికి సాగునీరు నుండి కోర్టు తీర్పుతో వెనకబడిన ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పన్నులు, ఫీజుల వసూళ్లు 100 శాతం సాధించాలి కోరుట్ల ఎంపిడివో వోదెల రామకృష్ణ



**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 : కోరుట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పన్నులు, ఫీజుల వసూళ్లు 100 శాతం సాధించాలని ఎంపిడివో వోదెల రామకృష్ణ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెవెన్యూ పెంపు చర్యలపై కోరుట్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వోదెల రామకృష్ణ బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో కొత్తగా నిర్మిత గృహాల అంచనా నమోదు, పారిశ్రామిక, వాణిజ్య భవనాల అంచనా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వ్యాపార అనుమతుల (ట్రేడ్ లైసెన్సులు) జారీ ప్రక్రియను పారదర్శకంగా, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మార్కెట్లు సంతలకు సంబంధించిన వేలం పాటలను త్వరితగతిన పూర్తి చేయాలని, పన్నులు, ఫీజుల వసూళ్లు 100 శాతం సాధించాలని స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల డిమాండ్‌ను ముందుగానే ఖరారు చేసి, లక్ష్యాలను సాధించే దిశగా కార్యదర్శులు కృషి చేయాలని కోరారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చూపినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీ వారానికి ఒకసారి పురోగతి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్, ఏఈ (హౌసింగ్) నీరజ్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసమే యూ ట్యూబర్ వైష్ణవి హత్య..

### నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు వివరాలు వెల్లడించిన డీఎస్పీ అడ్లూరి రాములు



**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 : అదనపు కట్నం కోసమే యూ ట్యూబర్ వైష్ణవిని ఆమె భర్త హరిబాబు హత్య చేసినట్లు ప్రాథమిక నిర్ధారణలో తేలిందని మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు తెలిపారు. నిందితుడు హరిబాబును అరెస్ట్ చేసి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రాములు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు వైష్ణవి తండ్రి గంధం దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన చిత్తారి ఏ గంధం వైష్ణవి (వయస్సు 20 సంవత్సరాలు) గత కొంతకాలంగా యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ ఉండేది. గత కొన్ని నెలల క్రితం కోరుట్ల పట్టణానికి చెందిన చిత్తారి హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వైష్ణవితో వివాహం చేయమని ఆమె తల్లిదండ్రులను కోరగా, వారు కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలియజేసినా, తరువాత కాలంలో ఇద్దరి మధ్య పరిచయం పెరిగి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో హరిబాబు తల్లి చిత్తారి లక్ష్మి కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం వ్యక్తం చేయగా, ఒత్తిడి తీసుకొచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స అనంతరం కోలుకున్న హరిబాబు మళ్లీ వివాహం కోసం ఒత్తిడి చేయగా, వైష్ణవి తండ్రి మొదట నిరాకరించారు. అయినప్పటికీ, గత సంవత్సరం మే నెలలో హరిబాబు వైష్ణవిని తీసుకెళ్లి, వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి వారు ఇరువురు మాదాపూర్ లోని వైష్ణవి తల్లిదండ్రుల ఇంట్లోనే ఉంటున్నారు. కొంతకాలం తరువాత హరిబాబు 05 లక్షలు కట్నం కావాలని కోరగా, వైష్ణవి తల్లిదండ్రులు ఆ మొత్తాన్ని ఇచ్చి, మాధాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇచ్చారు. అయినప్పటికీ, అదనంగా మరొక 05 లక్షలు కోరుతూ, తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని మృతురాలి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ విషయంలో హరిబాబు కుటుంబ సభ్యులు కూడా ప్రేరేపించినట్లు ఆరోపించారు. సుమారు మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్నప్పటికీ వేధింపులు కొనసాగినట్లు తెలిపారు. తాజాగా ఈ నెల 16,వ తేదీ రాత్రి 11:00 గంటల సమయంలో వైష్ణవి, హరిబాబు ఇద్దరు తమ గదిలో నిద్రకు వెళ్లగా, తెల్లవారుజామున 04:00 గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని, తలుపు తట్టినా తీయకపోవడంతో తిరిగి వెళ్లినట్లు వైష్ణవి తల్లిదండ్రులు తెలిపారు. నిందితుడు హరిబాబు తన భార్య వైష్ణవిని నిద్రలో ఉండగా కత్తితో దాడి చేసి, అనంతరం గొంతు నులిమి హత్య చేసి, మంగళవారం ఉదయం 06:00 గంటల సమయంలో ఒంటరిగా బయటకు వచ్చి, ముఖం కడుక్కొని ఎవరికి తెలియకుండా తన మోటార్ సైకిల్‌పై వెళ్లిపోయాడు. అనంతరం వైష్ణవి కుటుంబసభ్యులు గది తలుపు తెరిచి చూడగా, వైష్ణవి మంచం పక్కన రక్తపు మడుగులో పడి వుండగా, నుదిటిపై గాయాలు, మెడపై గుర్తులు ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కోరుట్లకు తరలించగా, వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ప్రకటించారు.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు హత్య అనంతరం తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి వెళ్లి, రాయికల్ -- మైతాపూర్ ప్రాంతాల్లో సంచరించాడు. అనంతరం కొనరావుపేట ఎక్స్ రోడ్ సమీపంలోని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇంటి మెట్ల కింద హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులను దాచిపెట్టి, అక్కడే సాయంత్రం వరకు ఉన్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అదే రోజు సాయంత్రం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడిని రిమాండ్ కు తరలించి కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ తెలిపారు. మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసుల విచారణలో నాణ్యతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

**సీసీటీఎన్స్ లో ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలి**


**-బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత**

**-ఎఫ్ఐఆర్ నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి అంశం స్పష్టంగా ఉండాలి**

**--- జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**

**వాస్తవ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18: జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర స్టేషన్ రైటర్లు, సీఐలు మరియు డీఎస్పీ కార్యాలయాల రైటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, కేసుల దర్యాప్తులో స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారి పనితీరులో నాణ్యత ఉన్నప్పుడే నేరస్తులకు శిక్షలు పడటంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రైటర్లు కేవలం సమాచారాన్ని నమోదు చేసే వారు మాత్రమే కాకుండా, శాస్త్రీయ ఆధారాలను సమగ్రంగా క్రోడీకరించి కేసును బలోపేతం చేసే ప్రధాన భాగస్వాములని కొనియాడారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తు మరియు విచారణలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. దర్యాప్తు పటిష్టంగా ఉంటేనే నేరస్తులకు శిక్షలు పడతాయని, తద్వారా సమాజంలో పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సీసీటీఎన్స్ లో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త అవసరమని, తప్పుడు వాంగ్మూలాలు కేసు దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి కేసులో సాక్ష్యాధారాలు బలంగా ఉండేలా రైటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి అంశాన్ని సమగ్రంగా, ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచే ప్రధాన అంశమని, అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజారెడ్డి మరియు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల రైటర్లు పాల్గొన్నారు.

# మాజీ హోం శాఖ మంత్రివర్యులు తుల్లా దేవేందర్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినా ..బిఆర్ఎస్ యువ నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా సమైక్య ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద నియోజవర్గం అయిన మేడ్చల్ నియోజవర్గం ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు హ్యాట్రిక్ సాధించి తొమ్మిది సంవత్సరాలు వివిధ మంత్రిత్వ శాఖలు బీసీ సంక్షేమం, ప్రొహిబిషన్, సినిమాటోగ్రఫీ, రెవిన్యూ, హోం శాఖల బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగి, రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి, పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న, టి.దేవేందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తుక్కుగూడ లోని వారి స్వగృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినా తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పోలూరి నాగార్జున, రఘుమా రెడ్డి, ఏరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని సత్కరించినా ఆకారపు అరుణ్ పటేల్ ఘన సత్కారం

-- ఐక్యంగా ముందుకు సాగుతున్న మీడియా బృందానికి ప్రశంసలు
-- సేవా కార్యక్రమాలకు ఎప్పటికీ తన మద్దతు ఉంటుందన్న హామీ




**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ ప్రాంతంలో మీడియా ఐక్యతకు నిదర్శనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి ఉఈ )నూతన కమిటీకి బుధవారం ఘన సత్కారం లభించింది. ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కమిటీ సభ్యులను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టు వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా) ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. మీడియా ఐక్యత సమాజానికి సరైన సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మీడియా క్లబ్ సభ్యులు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ వృత్తి విలువలను కాపాడాలని సూచించారు. అలాగే, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే ప్రతి సేవా కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాప్రా మున్సిపల్ డి సి శ్రీహరి ఆధ్వర్యంలో ఈ వెస్టేజ్ పరికరాల సేకరణ...




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం కాప్ర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో పనికిరాని ఎలక్ట్రానిక్స్ పరికరాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారికి అందజేయాలని కాలుష్యాన్ని నియంత్రించాలని కాప్ర డిప్యూటీ కమిషనర్ శ్రీహరి పిలుపునిచ్చారు కుషాయిగూడలోని వార్డ్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ ఏ ఈ రవి , సూపర్ వైజర్ సుదర్శన్ ,లక్ష్మి , అధికారులు , సిబ్బంది తో పాటు నాయకులు కనకరాజ్ గౌడ్ , బాల్ నర్సింహ వంశరాజ్ , శ్యామ్ రావు ,బాల్ రాజ్ తో పాటు తదితర కాలనీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 10 లక్షల రూపాయల NREGS నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# మెమోల పేరుతో భయపెడితే పోరాటం చేస్తాం...సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం



**నర్సాపూర్ , వాస్తవ తెలంగాణ//** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలనీ చలో హైదరాబాద్ వెళ్లిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను నర్సాపూర్ ప్రాజెక్టు అధికారులు భయబ్రాంతులకు గురిచేస్తూ మెమోలా పేరుతో మానసికంగా వేధించడం సరైనదికదాని సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం అన్నారు. బుధవారం నర్సాపూర్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ధర్నాలో భాగంగా ఛలో హైదరాబాద్ ఈ నెల 16నా వెళ్లిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి ధర్నాకు అనుమతి లేదనే పేరుతో ఉ దేశ్యపూర్వకంగా మెమోలు తీసుకొని వివరణ రాయాలని వత్తిడి చేయడం అధికారులకు తగదని ప్రజాస్వామ్యంలో పోరాటాలు చేస్తూ హక్కులు సాధించుకునే హక్కు ఉందన్నారు. జిల్లాలో ధర్నాకు వెళ్తున్నామని డి డబ్లు ఓ , అన్ని ప్రాజెక్టుల అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిన కావాలనే ఇలాంటి ప్రయత్నాలు చేసి టీచర్స్, హెల్పర్స్ నీ గంధరగోళంలోకి నెట్టడం తప్ప మరో ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే అనేక పథకాలు ప్రజలకు చేరావేయడంలో టీచర్స్ పాత్ర కీలకమని గుర్తుచేసారు. అనేక వత్తిడిలతో ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం బలవంతంగా బి యల్ ఓ డ్యూటీలు అప్పగించిందాన్ని , బి యల్ ఓ సేవలు అందించిన నేటికీ ఆ డబ్బులు ప్రభుత్వం ఇవ్వలేదాన్నారు. ఇప్పటివరకు ధర్నాకు వెళ్లిన వారికీ మెమోలు ఇవ్వడం అనేది లేదని, కానీ ఈ కొత్త సంప్రదాయం ఏంటని ప్రశ్నించారు. వెంటనే మెమోలు ఇచ్చే పద్దతిని మానుకోవాలని లేనిపక్షంలో అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ గా నిర్ణయాలు చేసి పోరాటాలకు పిలుపు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పాల్గొన్నారు.

# నాగారం లో ఇఫ్తార్ విందు లో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ, నాయకులు...




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ జిహెచ్ఎంసి వార్డ్ 5 నాగారం డివిజన్ పరిధి ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దావతి ఈ ఇఫ్తార్ విందులో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరుల తో ఈ ఇఫ్తార్ పాల్గొని ఉపవాస దీక్షలో ఉన్నా ముస్లిం సోదరుల కు ఫలహారం, భోజనం వడ్డించి మత సమరస్యానికి ప్రతిక గా నిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడం ఒక్కా కాంగ్రెస్ పార్టీ కి చెందుతుంది అని ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అలాగే ఇదివరకే ముస్లిం మహిళలకు, పురుషులకు తోఫా లను అందించింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నం రాజు సతీష్ గౌడ్, మరియు నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# బిజెపి తన అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి డైవర్ట్ రాజకీయాలు చేస్తుంది -:యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**కూకట్ పల్లి మార్చ్ 18 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి మున్సిపల్ అల్విన్ కాలనీ సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ . తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని మహాలక్ష్మి పథకం కింద కోట్లాది మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు. 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలతో పాటు రైతులకు రుణమాఫీ. లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి మూడుసార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని తొమ్మిది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్ధత వల్ల ఈరోజు గ్యాస్ కొరత ఏర్పడిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని ఉద్దేశంతో డైవర్టు రాజకీయాలు చేస్తూ ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటూ షో చేస్తున్నారన్నారు.

# ఎర్రజొన్న, మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి

**వాస్తవ తెలంగాణ :** బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 18: తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బుధవారం రోజు జీరో అవర్ లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై గళమెత్తారు. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో ప్రధానంగా సాగయ్యే ఎర్రజొన్న, మొక్కజొన్న పంటల మద్దతు ధర మరియు యాప్ వల్ల యూరియా పంపిణీలో జరుగుతున్న జాప్యంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా పండించే 'ఫోడర్ జవార్' (ఎర్రజొన్న) రైతులకు వ్యాపారులు సిండికేట్‌గా మారి అన్యాయం చేస్తున్నారని వేముల ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది క్వింటాల్‌కు రూ. 3,800 పలికిన ధర, ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ వ్యాపారులు కుమ్మక్కై రూ. 3,000 కు తగ్గించారని విమర్శించారు. దీనివల్ల ఎకరాకు రూ. 10 వేల వరకు రైతులకు నష్టం వాటిల్లుతోందని, వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించి ఎర్రజొన్న రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్‌లో మద్దతు ధర రూ. 2,400 ఉండగా, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రూ. 1,600–1,700 కే అమ్ముకుంటున్నారని, తద్వారా ఎకరాకు రూ. 32 వేల వరకు నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో 75% మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు వాడటం రాదని, యాప్ ద్వారా బుక్ చేసుకోవడం పెద్ద సమస్యగా మారిందని అన్నారు.గతంలో యూరియా గడప వద్దకే వచ్చేదని, ఇప్పుడు మండలం మొత్తం తిరగాల్సి వస్తోందని విమర్శించారు.ఒకేసారి యూరియా ఇవ్వకుండా విడతల వారీగా ఇస్తుండట ంతో, ఒక 4 ఎకరాలు రైతు సుమారు 6 రోజుల పాటు యూరియా కోసం తిరగాల్సి వస్తోందని మండిపడ్డారు. యూ రియా స్టాక్స్‌ను మండల కేంద్రాల్లో కా కుండా, ప్రతి సొసైటీ లో అందు బా టులో ఉంచాలని సూచించారు. రైతుల మనోభావాలను ప్రతిబింబిస్తూ.. "కేసీఆర్ ఉన్నప్పుడు ఆటో వాడికి డబ్బులిస్తే పొలం దగ్గరికి యూరియా సంచులు వచ్చేవి, ఇప్పుడు ఈ యాప్‌లు, తిప్పలు ఎందుకు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణవే స్పందించి ఎర్రజొన్న, మక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించేలా మరియు యూరియా ఇబ్బందులు తొలగించేలా రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





- రంగంలోకి డూమ్స్ డే విమానాలు
- వాటి నుంచే యుద్ధ కమాండ్‌లు, పర్యవేక్షణ
- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనే ఉపయోగం
- ఫ్లయింగ్ కమాండ్ సెంటర్‌గా పనిచేసే రక్షణ వ్యవస్థ
- పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పెంటగాన్ నిర్ణయం

### ఆపదలో అమెరికా

# ప్రళయకాల ఫైటర్స్!



**వాస్తవ తెలంగాణ :** అగ్రరాజ్యం అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన రహస్య విమానాలుగా పేరుగాంచిన ఈ 6బి మెర్క్యూరీని పెంటాగాన్ రంగంలోకి దించింది. వాటినే సాధారణంగా 'డూమ్స్ డే' (ప్రళయ కాల) విమానాలు అని పిలుస్తారు. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇవి మరోసారి ఆకాశంలో ప్రత్యక్షం కావడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనాన్ని రేపుతోంది. 'డూమ్స్ డే' విమానాలను అమెరికా రక్షణ శాఖ కేవలం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనే రంగంలోకి దింపుతుంది. ఒకవేళ భూమిపై ఉన్న అమెరికా సమాచార వ్యవస్థలు లేదా సిగ్నలింగ్ వ్యవస్థలు అణ్వాయుధ దాడి వల్ల పూర్తిగా ధ్వంసమైతే, ఈ విమానాలు గాలిలోనే ఉండి దేశ సైనిక కార్యకలాపాలను సమన్వయం చేస్తాయి. అంటే, భూమిపై కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయని పక్షంలో, ఇవి ఒక 'ఫ్లయింగ్ కమాండ్ సెంటర్'గా పనిచేస్తూ అమెరికా అధ్యక్షుడికి , రక్షణ శాఖకు మధ్య వారధిగా నిలుస్తాయి. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ ఈ విమానాలను మోహరించడం అంటే, అమెరికా ఏదో ఒక పెద్ద ముప్పును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందనే సంకేతాలను ఇస్తోంది.

**40 వేల అడుగుల ఎత్తులో ప్రయాణం..**

సుమారు 150 అడుగుల పొడవు ఉండే ఈ విమానాలు భూమికి 40 వేల అడుగుల ఎత్తు వరకు ప్రయాణించగలవు. ఈ విమానం యొక్క అత్యంత అద్భుతమైన ఫీచర్ ఏమిటంటే, ఇది ఆకాశంలో ఉండగానే ఇంధనాన్ని నింపుకోగలదు . దీనివల్ల ఇవి నిరంతరాయంగా 7 వేల మైళ్ల వరకు ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అణు యుద్ధం సంభవించినా కూడా ఇవి సురక్షితంగా ఉండేలా రేడియేషన్ నిరోధక కవచంతో వీటిని రూపొందించారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మరియు సముద్ర గర్భంలో అమెరికా రహస్యంగా ఉంచిన అణ్వాయుధ క్షిపణులను కూడా ఈ విమానం నుండే రిమోట్ ద్వారా ప్రయోగించే సాంకేతికత దీని సొంతం. ఈ విమానాలు కేవలం నిఘా కోసం మాత్రమే కాకుండా, శత్రు దేశాలకు హెచ్చరికలు పంపడానికి కూడా ఉపయోగపడతాయి. పశ్చిమాసియాలోని ప్రస్తుత అస్థిరత నేపథ్యంలో అమెరికా తన అమ్ములపొదిలోని ఈ బ్రహ్మాస్త్రాన్ని బయటకు తీయడం వెనుక బలమైన వ్యూహం ఉందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏ క్షణంలోనైనా అణుదాడులు జరిగే అవకాశం ఉందనే భయంతో పాటు, తన మిత్రదేశాలకు అండగా ఉంటామనే భరోసా ఇచ్చేందుకు అమెరికా ఈ చర్యకు పూనుకుంది. సాధారణంగా ఇవి బయట ఎవరికీ కనిపించవు, కానీ ఇప్పుడు పబ్లిక్ ట్రాకర్లలో లేదా ఆకాశంలో కనిపిస్తున్నాయంటే, అది ప్రత్యర్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే యుద్ధతంత్రంలో భాగమని భావిస్తున్నారు.

# అధికారులే.. రింగ్ మాస్టర్లు

- సర్కస్‌లా ప్రభుత్వ నిర్వహణ
- అధికారుల తీరుపై కేటీఆర్ ఫైర్



**వాస్తవ తెలంగాణ :** ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి? అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలి పెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది' అధికారులు, మంత్రు ల తీరు అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాగా, ₹ 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని ఉప ముఖ్యమంత్రి భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు



# బంకర్లపై బాంబులు

### భూగర్భ క్షిపణి కేంద్రాలపై దాడి

- విరుచుకుపడ్డ అమెరికా బాంబర్స్
- హర్మూజ్ జలసంధి మార్గంలో బాంబుల వర్షం
- ఇరాన్ భూగర్భ క్షిపణి స్థావరాలు ధ్వంసం
- అధికారికంగా ప్రకటించిన అమెరికా

**వాస్తవ తెలంగాణ :** ఇరాన్ లక్ష్యంగా అమెరికా బలగాలు గత రాత్రి భారీ వైమానిక దాడులకు దిగాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న భూగర్భ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో సుమారు 2,268 కిలోల బరువుండే అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను ఉపయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ బాంబులు భూగర్భంలోని కాంక్రీట్ కట్టడాలను ఛేదించుకుని వెళ్లి, అక్కడ దాచి ఉంచిన నౌకా విధ్వంసక క్షిపణులను పూర్తిగా నాశనం చేశాయని తెలిపింది. అంతర్జాతీయ నౌకాయానానికి ఈ క్షిపణుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.



మిత్రదేశాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. "మాకు ఎవరి సహాయం అవసరం లేదు, ఒంటరిగానే ఇరాన్‌ను ఎదుర్కోగలం" అని ఆయన స్పష్టం చేశారు. ఫ్రాన్స్ వంటి దేశాలు ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనడానికి నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు.

### ఇరాన్ కౌంటర్ ఎటాక్..

అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని రామత్ గన్ నగరంపై క్షిపణి దాడులు చేయగా, ఇద్దరు పౌరులు మరణించారు. మరోవైపు, ఇరాన్ నుంచి వస్తున్న డ్రోన్లు, క్షిపణులను యూఏఈ, కువైట్, బహ్రెయిన్ తమ రక్షణ వ్యవస్థలతో సమర్థవంతంగా కూల్చివేస్తున్నాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను వేగవంతం చేయవచ్చన్న ఆందోళనల నడుమ అమెరికా తన దాడులను అణు ప్లాంట్ల సమీపంలోని క్షిపణి కేంద్రాలపైకి మళ్లించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వాస్తవ తెలంగాణ** :నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో వరం లాంటిదని పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య చికిత్సల కోసం ఈ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ద్వారా అనేక మంది పేదలు తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించగలుగుతున్నారని ఆయన వివరించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్నివినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య



**వాస్తవ తెలంగాణ** : నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూలు మండలంలోని వనపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస రెడ్డి బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. రైతులకు సహకార సంఘం ద్వారా నిరంతరం సేవలందిస్తూ అందరి మన్ననలు పొందిన ఆయన మృతి పై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన మరణం తీరని లోటు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నవోదయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**వాస్తవ తెలంగాణ** :నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నవోదయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మంగళవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువుల సహకారం విద్యార్థుల విజయానికి ముఖ్యమని పేర్కొన్నారు.అలాగే, ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ అలరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు,

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వాస్తవ తెలంగాణ** :నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం



సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రంజాన్ పండుగ శాంతి, సహనం, సహోదరభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తున్న పోకిరిలను పట్టుకున్న షీ టీం పోలీసులు

**వాస్తవ తెలంగాణ** : నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ



బస్టాండ్ లో మంగళవారం అమ్మాయిలను వేధిస్తున్న పోకిరీలను ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న ముగ్గురు పోకిరిలను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న జిల్లా షి టీమ్ పోలీసులు పట్టుకున్నారు.పోకిరీలు అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆడపిల్లల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మహిళా వేధింపులకు పాల్పడితే డయల్ 100, లేదా షిటీమ్ పోలీస్8712657676 కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి అని నాగర్ కర్నూల్ షి టీమ్ ఎస్ఐ రజిత తెలిపారు ఎం.ఈ కార్యక్రమంలో షి టీం ఎస్సై రజిత తో పాటు ఏఎస్ఐ రాజ్యలక్ష్మి కానిస్టేబుల్ వెంకటేష్ ఉన్నారు.



# పేదలకే.. ప్రాధాన్యం

## వివక్ష లేని ఇందిరమ్మ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత అందిస్తాం
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- వచ్చే మూడేళ్లలో పట్టణ ప్రాంతాల్లోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు
- కొత్తగా డిజిటల్ మీడియా పాలసీ రూపొందిస్తున్నాం

**వాస్తవ తెలంగాణ** : పేదవాడి ఆత్మ గౌరవానికి చిహ్నంగా నిలిచే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒకసారి చేసే కార్యక్రమం కాదని, ప్రతి సంవత్సరం కొనసాగించే శాశ్వత ప్రక్రియగా ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మాయ మాటలు చెప్పదని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని ఆచరణలో చూపిస్తుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో పట్టణ ప్రాంతాలల్లోని ప్రతీ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. శాసన మండలిలో బుధవారం హౌసింగ్ పై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, "ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. ఇప్పటికే మొదటి విడతలో ఇళ్ల మంజూరు జరగగా, మిగిలిన మూడు విడతలను కూడా దశలవారీగా పూర్తిచేస్తాం అన్నారు. రాష్ట్రంలోని మారుమూల గిరిజన తండాలు, గూడాల్లో గతంలో ప్రారంభమై వివిధ స్థాయిలో ఆగి పోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లకు ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి, లబ్దిదారులకు అనుకూలంగా మార్పులు చేపడతాం అని తెలిపారు

### లోపాలు ఉంటే సమాచారం ఇవ్వాలి..

లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి వివక్ష ఉండదు. కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అత్యంత పేదలకే ప్రాధాన్యం ఇస్తాన్నాం. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సుమారు లక్ష ఇళ్లు పూర్తి కానున్నాయి. జూన్‌జులై నాటికి మొదటి విడతలో మంజూరైన మూడు లక్షల ఇళ్లలో మెజారిటీ పూర్తి అవుతాయి అని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వాళ్ళు నివసిస్తున్న ప్రాంతానికి వీలైంత దగ్గరలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి కార్యాచరణ రుపొందిస్తున్నాం. గతంలో దూర ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులు ఉపయోగించలేకపోయిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా,డబుల్ బెడ్ రూపం పథకం పెండింగ్ బిల్లులలో 99% ఇప్పటికే చెల్లించామని, మిగిలినవాటిని కూడా త్వరలో క్లియర్ చేస్తాం. వివిధ దశల్లో ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయడానికి ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

### త్వరలో డిజిటల్ మీడియా పాలసీ

వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై శాసన మండలిలో పలువరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. జర్నలిస్టు మిత్రులకు భద్రత కల్పించే విషయంలో ఈ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంములో కొంత మంది లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు జారీచేస్తాం. ఎలాంటి బేషజాలాలకు పోకుండా మొదట విడుదల చేసిన జీ.ఓ. పై అన్ని జర్నలిస్టుల సంఘాల అభిప్రాయాలను, సూచనలను తీసుకొని జీ.ఓ.లో మార్పులు చేర్పులు చేసామన్నారు. డెస్క్ జర్నలిస్టులు మరో జర్నలిస్టులనే తేడా తమ ప్రభుత్వానికి లేదన్నారు. ఇండ్ల స్థలాల విషయములో కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికి ఈ విషయములో ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారని, న్యాయస్థానం పరిధిలో ఇబ్బందులు లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

# రాష్ట్ర డిజిపి ని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ నాయకుల ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను ఉపసంహరించి వారికి బెయిల్ మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర డిజిపి శశిధర్ రెడ్డి ని కలిసి కోరారు. మంగళవారం సాయంకాలం హైదరాబాదులోని బాధిత కుటుంబ సభ్యులతో కలిసి డిజిపి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నాయకులపై ఉన్న కేసుల వల్ల వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని డిజిపి కి వివరించినట్లు తెలిపారు.

# అచ్చంపేట వ్యవసాయం మార్కెట్కు వరుసగా నాలుగు రోజులు సెలవులు

**వాస్తవ తెలంగాణ :**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 18): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు వరుసగా బుధవారం నుంచి నాలుగు రోజులపాటు పండగ మరియు రంజాన్ మరియు ఇతర కారణాల రీత్యా సెలవులు ఈనెల 21 వరకు సెలవులు ప్రకటించారు. వరుసగా నాలుగు రోజులు పాటు మార్కెట్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. తిరిగి మార్చి 22న క్రయవిక్రయాలు యధావిధిగా ప్రారంభమవుతాయని రైతు సోదరులు, విక్రయిదారులు, కొనుగోలుదారులు, హమాలీలు ఇట్టి విషయాన్ని గుర్తించి సహకరించాలని మార్కెట్ అధికారులు కోరారు.




# ఉగాది -- వసంత విభావరి"



**వాస్తవ తెలంగాణ :** యాదాద్రి జిల్లా ప్రతినిధి మార్చి 18: వసంత విభావరిలో విరిసిన వెలుగుల వేళ, పచ్చని ప్రకృతి పులకించి నవ్విన వేళ, గడపల గర్భగృహమున మంగళ స్వరమై తెలుగు తల్లి పండుగగా ఉగాది అవతరించె. మామిడి తొరణాల పచ్చని తంతువులలో ఆశల అలలు అలరిస్తూ ఊగుచుండగా, వేప పుష్పాల చేదు గర్భిత గంధములో జీవన సత్యాల గూఢార్థం మౌనమై నిలిచె. కోకిల కూయు కంఠమున కలకల రాగములు ప్రకృతి మంగళ ధ్వనులై పరిమళించగా, వసంత సమీర మృదుస్పర్శ సన్నిధిలో నూతన సంవత్సర స్వప్నాలు సుస్వాగతించె. మామిడి--వేపల మేళన రసమూర్తిగా ఉగాది పచ్చడి రూపమై వెలిసిన వేళ, చేదు--తీపి--పులుపు--కారం--ఉప్పుల రుచులలో జీవిత చక్రం సత్యమై ప్రతిధ్వనించె. సంస్కృతి సుమములు వికసించు వేళ, సంప్రదాయ దీపములు ప్రకాశించు వేళ, ప్రకృతి--మనుజ బంధమది పావనమై భూమి ఒడిలో నిత్యమై నిలిచియుండె. అందుకే ప్రతి ఉగాది ప్రబోధమై, పచ్చని మామిడి పుటల పలుకులలో, వేప పుష్ప సుగంధ విరిసిన వేళ, కోకిల గానామృత తరంగములలో, ప్రకృతి సాక్షిగా మన జీవన గాథకు కొత్త ఆది -- కొత్త ఆశ -- కొత్త మార్గమై నిలిచె. ప్రకృతితో కలిసి జీవిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, కొత్త ఆశలతో ముందుకు సాగాలి. అని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు పకృతి మెచ్చిన ఉగాది పండుగ శుభాకాంక్షలు. రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.

# కామారెడ్డి జిల్లాలో ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం అవగాహన -కార్యక్రమంలో 150కి పైగా కళాకారులు పాల్గొన్నారు

**వాస్తవ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18: ఎంఎస్ఎంఈ -- డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్ (యం ఎస్ యం ఈ -డి యఫ్ ఓ), హైదరాబాద్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సహకారంతో, 18.03.2026న కామారెడ్డి లోని అమృత గ్రాండ్ ఏసీ ఫంక్షన్ హాల్ లో ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం ఒకరోజు అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ సంప్రదాయ వృత్తులకు చెందిన 150కి పైగా కళాకారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం లక్ష్యాలు మరియు ప్రయోజనాలపై అవగాహన కల్పించబడింది. ఈ పథకం సంప్రదాయ కళాకారులు మరియు వృత్తిదారులను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వము ప్రారంభించిన ముఖ్యమైన పథకం. ఈ సందర్భంగా శ్రీ జి.ఎస్. బిస్త్, అసిస్టెంట్ డైరెక్టర్, యం ఎస్ యం ఈ -డి యఫ్ ఓ, హైదరాబాద్ మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం ముఖ్యాంశాలను వివరించారు. ఇందులో నైపుణ్యాభివృద్ధి శిక్షణ, టూల్‌కిట్ ప్రోత్సాహకం, తక్కువ వడ్డీతో రుణ సహాయం, డిజిటల్ లావాదేవీలు, బ్రాండింగ్ మరియు మార్కెట్ లింకేజీలు వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కళాకారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ వి. లాలు నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ జే. చంద్రశేఖర్, అలాగే డీఆర్‌డీఏ, డీపీఎంయూ మరియు బ్యాంకింగ్ సంస్థల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా ఆర్థిక అవగాహనపై ప్రత్యేక సెషన్ నిర్వహించబడింది. ఇందులో బ్యాంకు రుణ పథకాలు, అవసరమైన పత్రాలు మరియు కళాకారులకు అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలపై వివరించారు. అదేవిధంగా ఉద్యమ్ నమోదు, డిజిటల్ చెల్లింపులు (యూపీ ఐ), క్యూఆర్ కోడ్ సృష్టి వంటి అంశాలపై కూడా పాల్గొన్న వారికి ప్రాక్టికల్ మార్గదర్శనం ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా కళాకారులకు వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధి, డిజిటల్ సామర్థ్యం మరియు ప్రభుత్వ మద్దతు పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు చురుకుగా పాల్గొని, ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం ప్రయోజనాలపై ఆసక్తి కనబరిచారు.




# భక్తి, సేవా సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ

**వాస్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 : సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ తరపున బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా భక్తులు, 150 మంది హనుమాన్ దీక్షా వరులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..భక్తుల ఆశీస్సులు, దాతల సహకారంతో విజయవంతంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ సేవా కార్య క్రమం ప్రశాంత మైన వాతావ రణ ంలో భక్తి, శ్రద్ధలతో నిర్వహించబడి ంది. అంతకు ముందు స్థానిక శ్రీ పంచముఖ హను మాన్ దేవాల యంలో అర్చకులు దివాకర్ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. "ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే సేవా సంకల్పంతో, అమావాస్య రోజున పితృదేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వా హకులు తెలిపారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తే ఈ కార్య క్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానం అని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతి అమావాస్య రోజున పట్టణ ంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగి స్తామని తెలిపారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులందరికీ సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక వార్డు కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, తెడ్డు శ్రీజ విజయ్, సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, కార్యదర్శి, బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు, సాడిగే మహేష్, కంఠం సదాశివ్, కట్కం రంజిత్, కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, శ్రీపతి రమేష్, పల్లెర్ల మహేందర్, స్వచ్ఛంద సేవకులు వనపర్తి ఆంజనేయులు, కొత్త గణేష్,ఆడెపు నరేష్, ఆదువల ప్రభాకర్, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, మార్చి 18 **వాస్తవ తెలంగాణ :** 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పోరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్పోరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రెయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు. నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. 43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా పనులు, ఎస్.టి.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడ్జెట్ 2026-27 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్. శ్రీనివాస్ వివరించారు. పన్నుల వనరుల క్రింద 50.43 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు. ఖర్చుల క్రింద చార్జ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమో దం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివా సరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, ఒక తహసీల్దార్ూ సేవలు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై వినియోగించుకొనుటకు, పారిశుధ్య, మల్టీపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి. సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మిల్క్ బ్యూటీకి.. క్రేజీ ఆఫర్లు

## బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు


ప్రస్తుతం తమన్నా బాలీవుడ్‌లో వరుస పెట్టి క్రేజీ ప్రాజెక్టులు చేస్తోంది మిల్కీ బ్యూటీ తమన్నా. షాహిద్ కపూర్‌తో కలిసి నటిస్తోన్న ఓరోమియో ఆన్ సెట్స్ లో ఉంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలసి `వాన్ లోనూ నటించింది. ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇవి కాకుండా అజయ్ దేవగన్, సంజయ్ దత్ వంటి స్టార్ హీరోల సరసన రెంజర్ వంటి భారీ చిత్రాల్లోనూ ఛాన్స్ అందుకుంది. ఇవిగాక మరో రెండు మూడు చిత్రాలకు కమిట్ అవుతుందనే వార్తలు అంతకంతకు వేడెక్కిస్తున్నాయి. అంటే 2026 క్యాలెండర్ మొత్తం తమన్నా బాలీవుడ్ సినిమాలతో నిండినట్లే. అలాగే ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ పైన కూడా తమన్నా బాలీవుడ్ వెబ్ సిరీస్‌లతోనే బిజీగా ఉంది. గతంలో ఆమె నటించిన హిందీ సిరీస్‌లకు మంచి గుర్తింపు రావడంతో అక్కడ ఆమెకు భారీ రెమ్యునరేషన్ తో పాటు ప్రాధాన్యత ఉన్న పాత్రలు లభిస్తున్నాయి. ఈ క్రమంలోనే దక్షిణాది నుంచి వస్తున్న సాధారణ కమర్షియల్ సినిమాల కంటే, బాలీవుడ్‌లో కంటెంట్ ఉన్న చిత్రాలకే ఆమె ఓటు వేస్తోంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన హిందీ చిత్రాలు చూస్తే? 2026 సంవత్సరం తమన్నా కెరీర్‌లో హిందీ ఇయర్ అని చెప్పొచ్చు. అలాగని పూర్తిగా సౌత్ సినిమాలకు దూరంగా కాదు. సరైన అవకాశాలు వచ్చాయంటే? కాదనకుండా పనిచేస్తుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే తమన్నా? ఒకే భాషకు పరిమితమై పనిచేసే నటి కాదు. అమ్మడి ముందు అన్ని భాషలు సమానమే.



# శ్రీముఖి.. గ్లామర్ షో

ఆకట్టు కుంటున్న బుల్లితెర రాములమ్మ

బుల్లితెర రాములమ్మగా పేరు తెచ్చుకున్న శ్రీముఖి, ఇప్పుడు తన లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే ఫ్యాషన్ విషయంలో తన రూట్ పూర్తిగా మార్చేసినట్లు అనిపిస్తోంది. వైట్ బ్లేజర్, జీన్స్‌లో అమె ఇస్తున్న ఫోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. శ్రీముఖి కేవలం యాంకర్‌గానే కాకుండా, తన స్టైల్ స్టేట్ మెంట్ తో నేటి జనరేషన్ ఆడియన్స్‌ను ఇన్‌స్పైర్ చేస్తోంది.ఈ ఫోటోషూట్‌లో శ్రీముఖి మేకోవర్ చాలా వెరైటీగా ఉంది. విరబోసిన జుట్టు, కళ్ళజోడుతో ఆమె ఇస్తున్న ఫోజులు ఒక పర్ఫెక్ట్ 'హ్యాడ్' వైబ్‌ను క్రియేట్ చేస్తున్నాయి. గతంలో కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ, ఇప్పుడు చాలా ఫిట్‌గా తయారై అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అతిగా ఆభరణాలు వాడకుండా, సింపుల్ మేకప్‌తోనే తన గ్లామర్‌ను ఎలివేట్ చేసిన తీరు బాగుంది. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేయాలనే ఆమె తపన ఈ క్లిక్స్‌లలో స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో మెరిసిపోతూ ఇండస్ట్రీలో తన ప్రాధాన్యత తగ్గకుండా చూసుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ పిక్స్ ఇప్పుడు ఆమె ఫ్యాన్స్‌కు కన్నుల పండుగగా మారాయి..




# ధురంధర్.. క్రేజ్

- బెంగళూరు, ముంబైలోనూ ₹2వేల పైమాటే
- అయినా టికెట్లు లభించని పరిస్థితి

## దేశ రాజధానిలో టికెట్ ధర ₹3100

రణవీర్ సింగ్ నటించిన మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో విడుదల కానున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఎంతగా ఎదురు చూస్తున్నారో అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ వంద కోట్ల దాటేశాయి. మొదటి రోజు రూ. 250 కోట్లు ఉండే ఛాన్స్ ఉందని ట్రేడ్ అంచనా వేస్తుంది. అయితే ఈ సినిమా ఇప్పుడు టికెట్ ధరలతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో ఒక టికెట్ ధర ఏకంగా రూ. 3100 పలుకుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా పెద్ద సినిమాలకు టికెట్ ధరలు పెంచడం చూస్తుంటాం, కానీ 'ధురంధర్ 2' ఆ హద్దులను చెరిపేసింది. ఢిల్లీలోని ఐనాక్స్ మెగాప్లెక్స్ లోని ఒక ప్రీమియం స్క్రీన్ లో ఒక టికెట్ ధరను ₹3,100 గా నిర్ణయించారు. కేవలం 42 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ లగ్జరీ స్క్రీన్ లోని రీక్లైనర్ సీట్ల కోసం ఈ స్థాయి ధరను ఫిక్స్ చేశారు. దీనికి అదనంగా బుక్ మై షో వంటి ప్లాట్ ఫామ్ చార్జీలు కలిపితే మరో రూ. 45 వరకు పెరుగుతుంది. అయినప్పటికీ, ఈ షోలకు సంబంధించిన టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుండటం రణవీర్ సింగ్ క్రేజ్ కు నిదర్శనం. కేవలం ఢిల్లీలోనే కాదు, ముంబైలోని బోర్వలి ఐనాక్స్ మెగాప్లెక్స్ లో కూడా టికెట్ ధర రూ. 3,100 చేశారు. బెంగళూరు వంటి నగరాల్లో కూడా డైన్‌ఇన్ స్క్రీన్ల టికెట్లు రూ. 2,000 నుండి రూ. 2,900 మధ్య విక్రయించబడుతున్నాయి. ఈ స్థాయిలో ధరలు ఉన్నప్పటికీ షోస్ హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షలాది టికెట్లు అమ్ముడయ్యాయి. హిందీ వెర్షన్ తో పాటు తెలుగులో కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండటంతో, బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేలా కనిపిస్తోంది.




# సింపుల్.. స్మైల్!

## రాశీ అందాల మెరుపులు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకులను మాయ చేయడానికి సిద్ధమయ్యింది రాశీఖన్నా. మరో హీరోయిన్ శ్రీ లీల తోపాటు నటిస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఆ ఈవెంట్లో శ్రీ లీల తో పాటు రాశి ఖన్నా కూడా సందడి చేశారు. ముఖ్యంగా తన గ్లామర్ టచ్ తో ఉస్తాద్ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రాశిఖన్నా. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన లెహంగాను ధరించి.. అందుకు తగ్గట్టుగా జువెలరీతో మరింతగా ఆకట్టుకుంది. ఇకపోతే నైట్ ఈవెంట్లో తన దుస్తులతో ఈవెంట్ కే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. లెహంగాను చేతులతో పట్టుకొని.. స్టేజ్ పైకి అడుగులు వేస్తూ పదహారణాల తెలుగమ్మాయిలా అందరి దృష్టిని ఆకర్షించింది రాశి ఖన్నా. ఇక ఆ ఫోటోలను ఇప్పుడు తాజాగా తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. సింపుల్ స్మైల్ తో తన గ్లామర్ టచ్ తో ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొచ్చింది ఈ లేడీ బ్యూటీ.



# అవ్‌నీత్ హల్‌చల్!

డెనిమ్‌కు బ్రాండ్ అంబాసిడర్



సోషల్ మీడియా సెన్సేషన్ అవ్‌నీత్ కౌర్ తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో ఇంటర్నెట్‌లో మంటలు పుట్టిస్తోంది. తాజాగా ఈ యంగ్ బ్యూటీ పోస్ట్ చేసిన ఫొటోలు కుర్రాళ్ల గుండెల్లో విరహాగ్ని రాజేస్తున్నాయి. బటన్ లెస్ డెనిమ్ ప్యాంట్, బ్రాండెడ్ ఇన్నర్ వేర్ ధరించి ఈ భామ ఫోజులిచ్చిన తీరు నెటిజన్లను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా బాటమ్ దుస్తుల స్టైలింగ్‌లో అవ్‌నీత్ బోల్డ్ నెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అవ్‌నీత్ ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ వినూత్నంగా ఉంటుంది కానీ ఈసారి తన స్టైలింగ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లిందంటూ ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైట్ అండ్ బ్లూ కాంబినేషన్ దుస్తుల్లో అవ్ నీత్ సొగసులు నెట్టింట మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా.. కెమెరా ముందు పలికించిన హావభావాలు ఈ ఫోటో షూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నవాజుద్దీన్ సిద్ధిఖీ సరసన టీకూ వెడ్స్ షేరు చిత్రంలో హీరోయిన్‌గా నటించి బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కాగా అవ్ నీత్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం అవ్‌నీత్ వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794